ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 19 జనవరి , 2026 | పేజీలు : 06


## ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక సాగర్ రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఎన్‌టీఆర్ పేదలకు చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్‌రావు ఉన్నారు.















# ఖమ్మం సభకు సిపిఐ శ్రేణులు

**ఖమ్మం జిల్లాలో జరుగుతున్న సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఆదివారం భారీగా తరలిన సిపిఐ నాయకులు , కార్యకర్తలు, శ్రేణులు**

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** హలో కామ్రేడ్ చలో ఖమ్మం అంటూ మోటకొండూర్ మండలం నుండి సిపిఐ శ్రేణులు యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్య నారాయణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాదేగాని మానిక్యం, సహయ కార్యదర్శులు ఆలేటి బాలరాజు, ముస్కు పెంటారెడ్డి బోంగు బిక్షం, నల్ల బిక్షం, శెంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల సమితి ఆధ్వర్యంలో ఖమ్మంలో జరగబోయే 100 సంవత్సరాల బహిరంగ సభకు తరలి వెళ్లారు. వెళ్లినవారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సర్పంచ్ జావిద్ పాషా, శాఖ కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు సిపిఐ జిల్లా సమితి సభ్యులు జిల్లా యాదగిరి ఆధ్వర్యంలో మండలం నుండి అధిక సంఖ్యలో కామ్రేడ్స్ కదిలారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ కు 200 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు కదిలారు, సిపిఐ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. ఆయన వెంట సిపిఐ మండల పార్టీ నాయకులు మద్దిరాల రంగారెడ్డి మద్దిరాల వెంకటరెడ్డి తిమ్మారెడ్డి గూడ సిపిఐ వార్డ్ నెంబర్ కత్తుల బిక్షం, ప్రజా పక్షం జర్నలిస్టు పుట్టల నాగయ్య,బస్క పరమేష్ శ్రీనివాస్, వీరయ్య రామకోటి ప్రసాద్ రెడ్డి యశ్వంత్ రోష సన్నీ కార్తిక్ మహిళా నాయకులు వసంత ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పెరిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని కీతవారిగూడెంలో ఆదివారం పెరిక సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండు సైదులు, ఉపాధ్యక్షులుగా కీత రామనాథం, ప్రధాన కార్యదర్శిగా సుందరి సత్యనారాయణ, కోశాధికారిగా జుట్టుకొండ వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముత్తినేని కిరణ్, పెరిక సంఘం యూత్ అధ్యక్షులుగా జుట్టుకొండ రాకేష్, ఉపాధ్యక్షులుగా కీతా సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా ముత్తినేని లక్ష్మి నారాయణ, కోశాధికారిగా ఇండ్ల వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కీత నవీన్, జాయింట్ సెక్రటరీగా గుండు శివలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం కులపెద్దలు కీత మట్టయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, రాములయ్య, కీతా శ్రీనివాస్, వెంకన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

## పనులు చేసినట్లు కొందరి ప్రచారం పూర్తి అవాస్తవం




**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని 10వ వార్డులో మేమే పనులు చేసినట్లు కొందరు చేసిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆ వార్డు మెంబర్ మొలుగూరి కవిత నాగరాజు లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో వార్డులోని పలు వీధులను జెసిబి సాయంతో గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య, ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ ల ఆధ్వర్యంలో పనులు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సర్పంచ్ చల్లా గురవయ్య బిసి బిడ్డను చూసి ఓర్వలేక అధిపత్య వర్గాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయిరాల సుమన్, బాణోతు సురేష్‌నాయక్, అంగోతు పవన్‌నాయక్ పాల్గొన్నారు.

## వ్యతిరేక విధానాలను విడనాడాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటిల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జి రాంజీ బిల్లును ఉపసహంరించుకోవాలని, విద్యుత్, విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుండి 19 వరకు జరిగే జీపుజాతా ఆదివారం పెన్‌పహాడ్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మట్టిపెల్లి సైదులు, కందాల శంకర్ రెడ్డి, వెల్పుల వెంకన్న, గుంజా వెంకటేశ్వర్లు, ఒగ్గ శ్రీను, మట్టయ్య, ఎల్లమ్మ పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన




**ప్రజాపక్షం/అర్వపల్లి :** అరవై అలైవ్ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఆదివారం మద్దిరాల మండలం జడ్‌పిహెచ్ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అర్వపల్లి జంక్షన్, అర్వపల్లి దేవాలయం ఎదుట రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపవద్దన్నారు. కారు ప్రయాణికులు విధిగా సీటు బెల్టు పెట్టుకొని ప్రయాణించాలని కోరారు. అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానంద చార్యులు, దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేంద్రరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింగ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, జెర్రిపోతుల సోమయ్య, బీరవోలు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగురవేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మున్సిపాలిటిపై బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి సూర్యాపేట మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్‌తో కలిసి నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు అభ్యర్థుల ఎంపిక కోసం కమిటిని వేసినట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమ పేర్లను కమిటికి ఇవ్వాలని కోరారు. 48 వార్డులలో వార్డు కమిటిలు వేయాలని, పార్టీ కార్యాలయాలు ప్రారంభం చేసి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు. ఎన్నికలకు జిల్లా స్థాయి నాయకులను వార్డులలో ఇంచార్జీలుగా నియమిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని, బిఆర్ఎస్ పార్టీ మూడు ముక్కలు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, రంగరాజు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు అమలు చేశాకే మున్సిపల్ ఎన్నికలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోను బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల తరువాత బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇక ఎన్నికలు నిర్వహించనని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నేడు మాటతప్పి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి బీసీలను మోసం చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించినందున ఈనెల 19న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, బంటు సైదులు, దొనేటి శేఖర్,సలార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ




**ప్రజాపక్షం/నకిరేకల్ :** అమావాస్య సందర్భంగా వాసవి క్లబ్, వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ సెంటర్‌లోని సాయిరాం మెడికల్ హాల్ వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివకోటి కిష్టయ్య గారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శివకోటి ఆంజనేయులురాజ్యలక్ష్మి గార్ల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిస్టిక్ వి104ఏ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, రీజియన్ చైర్మన్ గుండా నరేందర్, వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు కందగట్ల బాలాజీ, చార్టర్ ప్రెసిడెంట్ గుండె గోపి, వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు కందగట్ల పవన్,ప్రధాన కార్యదర్శి వాడకట్టు సంతోష్ పాల్గొన్నారు.

### మౌని అమావాస్య రోజున అన్నదానం

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులో నెలకొని ఉన్న శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట దగ్గర మౌని అమావాస్యను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మి ప్రసన్న నర్సింహ్మా ఆదివారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆలయ సన్నిధిలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనవాయితిగా వస్తుంది. ఈ అమావాస్య రోజున గ్రామ సర్పంచ్ తన భర్త నర్సింహ్మా తల్లిదండ్రులైన బత్తుల సాలయ్యసత్తమ్మల జాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్థులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ షూటింగ్ బాల్ క్రీడకు నల్లగొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వికారాబాద్ జిల్లా తాండూరులో ఆదివారం రోజున ఐదవ జాతీయ సౌత్ జోన్ షూటింగ్ బాల్ సెలక్షన్‌లో సీనియర్ విభాగంలో గంగాపురం రాము(ఉరుమడ్ల), ఎలుగు చంద్రశేఖర్ (చిట్యాల), జూనియర్ విభాగంలో షేక్ నాగూర్‌వలి(చిట్యాల), సబ్ జూనియర్ విభాగంలో గాదగోని నాగరాజు(చిట్యాల)లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఫిబ్రవరి 7, 8 , 9 తేదీలలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో వీరు పాల్గొననున్నారు.

## ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వీడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు డిమాండ్ చేశారు. కేంద్ర కమిటి పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఆదివారం, సోమవారం వరకు జరిగే జీపు జాతా ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, షేక్ యాకుబ్, మల్లయ్య, వెంకన్న, రాములు, బిక్షం పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని సూర్యాపేట ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య హెచ్చరించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ద్వారా ఎదుటివారికి కూడా ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, పోలీసుల సూచనలను తప్పక పాటించాలని సూచించారు. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజా పక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన రింగు రామనరసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం ఆమె మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు.అదేవిధంగా 8వ వార్డు కు చెందిన బీజానిబి అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్,డిసిసిబి చైర్మన్ బొళ్ళ వెంకట్ రెడ్డి,పన్నాల రాఘవరెడ్డి,బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## ఉపాధ్యాయుల మరణం బాధాకరం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయులు కల్పన,గీత రెడ్డిలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదివారం ప్రగాఢ సంతాపన్ని ప్రకటించారు. సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గం, అర్వపల్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన నల్లగొం డ ఉపాధ్యాయులు కల్పన, గీతల మరణం చాలా బాధాకరమన్నారు.రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కల్పన ,గీత రెడ్డిల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు సంతాప ప్రకటన ద్వారా తెలిపారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డకు చెందిన గడ్డం శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబం ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం స్థానిక మినీ స్టేడియంలో మృతుని భార్య శైలజకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్, నరేష్,శ్రీను, సైదు లు, వెంకన్న,నాగాచారి, శ్రీకాంత్, సైదాచారి పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివదీక్ష చేస్తున్న స్వాములకు కొల్లోజు భాగ్యలక్ష్మి, శ్రీ'శే' కొల్లోజు బిక్షపతి మనవరాలు నేత్రశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, గురుశివస్వామి అయోధ్య, నరసింహ, శ్రీశైలం
శ్యామ్, విజయ్, ఉపేందర్, సందీప్, సాయి, రాజు, మల్లేష్, విప్లవ్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పంపు మోటారు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలోని( కొత్తగూడెం) 4వ వార్డ్ పరిధిలో గత సంవత్సరం కాలం నుండి పాడైపోయిన బోరు నిరుపయోగంగా ఉండటంతో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ కాలనీవాసుల అవసరాల నిమిత్తం రూ.45,000లతో కొత్త మోటరు పంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ చందర్ గౌడ్ గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.



# 23 నుండి చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** జిల్లాలో ప్రసిద్ధి చెందిన నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం యొక్క వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్బంగా దేవస్థానం బ్రహ్మోత్సవాలకు లక్షలాది భక్తులు విచ్చేయు నన్ను నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కాకుండా సేవలను అందించడానికి బ్రహ్మోత్సవాల వరకు ఉత్సవ పాలక మండలిని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షులు గా చెర్వుగట్టు గ్రామానికి చెందిన వారాల రమేష్,ధర్మకర్తలు గా రెగట్టే శ్రీనివాస్ రెడ్డి,గౌరీదేవి లక్ష్మయ్య,కొమ్ము శ్రీనివాస్, మందుల నర్సింహా,రంగా శ్రీనివాస్,ఇడుకుల సంపత్ కుమార్,ప్రజ్ఞాపూరం సత్యనారాయణ,మర్రి లింగ స్వామి,నల్ల అనిత,బోల్లారి గోపాల కృష్ణ,కమ్మలపల్లి మల్లేష్,గడ్డగూటి యాదయ్య,వీరేల్లి రఘునాథన్ లకు అవకాశం లభించింది. నూతన కమిటీ కీ సంపాదించిన అధికార ప్రకటన త్వరలో వెలువడనున్నట్లు సమాచారం. చెర్వుగట్టు ఆలయ డైరెక్టర్ (ధర్మక)గా ఏన్నికెన్న నార్కెట్‌పల్లి మండలం ఏపి లిం గోటం గ్రామానికి చెందిన గద్దగూటి యాదగిరిని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గడ్డం పశుపతి,కొరివి శివరాం ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/ హాలియా :** హాలియాలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆదివారం 2000/03 విద్యా సంవత్సరానికి చెందిన డిగ్రీ బిఎస్సి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ అధ్యాపకులు, విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి తీపి జ్ఞాపకాలను, కళాశాల మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులను పిలిచి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పంతోనే ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ సామాజిక వర్గాల్లో ఉన్న విద్యార్థులు ఉన్నతమైన ఉత్తమ సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని జీవితంలో ఎదిగే కొద్ది ఒదిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాటి కళాశాల ప్రిన్సిపాల్ నిమ్మల లక్ష్మారెడ్డి, పేలపూడి బాలకృష్ణ, ఉన్నం శీను బాబు, మనాది రవీందర్, ఉడుతూరి నాగిరెడ్డి, అమరేందర్, విజయ్, సత్యనారాయణ, సోమిరెడ్డి లతోపాటు పూర్వ విద్యార్థులు డాక్టర్ సిరిసనగండ్ల శంకర్, సైదులు, జనార్దన్ రెడ్డి, నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను, సరిత, జానకమ్మ, సంతోషి,వసంత, నాగరాజు సరస్వతి,అరుంధతి, కల్పనా సంధ్యా, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకులను గెలపించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే ప్రజా సేవకులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకున్నప్పుడే వార్డులు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఓటర్లను డబ్బులు, మద్యంతో ప్రలోభాలకు గురి చేసే నాయకుల పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మిర్యాలగూడలో అధికార పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దరఖాస్తులు తీసుకుంటూ ప్రజ




లను మభ్య పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, మంగారెడ్డి, రామచంద్రు, రమేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

## చిరు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** ఎంప్లాయిస్ అసోసియేషన్ నీర్నెముల వారి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, పాలకవర్గానికి ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మన గ్రామ వాస్తవ్యులు బండ జగన్ మోహన్ రెడ్డి కూతురు బండ సౌమ్య ల్యాబ్ టెక్నీషియన్గా, ఎంబీబీఎస్ పూర్తి చేసిన తిరుగుడు మమత మల్లికార్జున్ కూతురు తిరుగుడు సాయి హర్షిత, ముత్యాల లింగయ్య రాణి కూతురు ముత్యాల దివ్య, నెర్లకంటి యాదయ్య కూతురు నెర్లకంటి అఖిలను సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అధ్యక్ష, కార్యదర్శులు తెలియజేశారు. ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్, తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, సోములు, నాగటి స్వామి పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘ నల్లగొండ జిల్లా క్యాలెండర్‌ను నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మనగోటి వెంకన్న, నార్కట్‌పల్లి మండల శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, కోశాధికారి బొడ్డుపల్లి శంకర్ ,మండల కమిటీ మెంబర్లు బొడ్డుపల్లి వినోద్, మిడిదొడ్డి నాగరాజు, మిడిదొడ్డి మల్లేష్ ,నిమ్మనగోటి ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.





## ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/రామన్నపేట :** స్థానిక రామన్నపేట పట్టణ కేంద్రంలో వినూత్నంగా ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు విషయమై పట్టణంలోని అన్ని వర్గాల వారికి అవగాహన గురించి ఆదివారం యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉదయం పాత బస్టాండులోని శ్రీ చెన్నకేశవ ఆలయ ప్రాంగణం నుండి సుభాష్ సెంటర్ వరకు పాదయాత్రగా బయలుదేరి పట్టణ కేంద్రం రహదారి మార్గం గుండా శివాజీ మహారాజ్‌కి జై అనే నినాదాలతో గర్జించుకుంటూ దిగ్విజయంగా శివాజీ విగ్రహ అవగాహనా ర్యాలీని నిర్వహించారు. పాదయాత్ర సుభాష్ సెంటర్ కు చేరుకున్న అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రానున్న ఫిబ్రవరి నెల 19వ తారీఖు వరకు శివాజీ మహారాజ్ విగ్రహానికి సంబంధించిన శంకుస్థాపన పనులను ప్రారంభించుకొని, జూన్ నెలలో శివాజీ మహారాజ్ పట్టాభిషేకం కార్యక్రమ సమయానికి విగ్రహ స్థాపన ఏర్పాట్లను పూర్తిచేసుకుని అదే రోజున పట్టాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు.

## బిజెపి జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలోని నిధాన పల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విచ్చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపినే అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, ఏలే చంద్రశేఖర్, మాదురి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలకు స్థల ఎంపిక

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో అంగన్వాడి, సంఘ బంధం భవన నిర్మాణాలకు స్థలాన్ని గ్రామసభలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ మర్యాల స్వరాజ్యలక్ష్మి వార్డు సభ్యులు గంధమాల అయోధ్య, గంగపురం పరమేశ్, తీగల స్వప్న, లోడి సునీత, రాంపాక నరసయ్య, చిన్నం శ్రీనివాస్, తాజా మాజీ ఎంపిటిసి మరియాల వెంకటేశ్వర్లు గుప్తా, పంచాయతీ కార్యదర్శి నిడిగొండ శ్రీనివాస్, విఓఏ మరియాల నాగభూషణం, కారోబారి కడకంచి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఏనుగు రామ్ రెడ్డి, గుమిడేల్లి మల్లయ్య, ఏనుగు ప్రతాపరెడ్డి, సాయిరెడ్డి మల్లారెడ్డి, చైతన్య యోజన సంఘం అధ్యక్షులు సాయిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, నాయకులు లోడి యాదయ్య, ఆకుల బాలరాజు, లగ్గాని బాలరాజు, లగ్గాని రమేష్, తీగల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతంగా గెలిచిన కురుమ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానంలో భాగంగా కదిరేణిగూడెం



సర్పంచ్ జెట్ట లత మహేశ్వర్, తేర్యాల సర్పంచ్ మంత్రి లత స్వామి, మోటకొండూర్ సర్పంచ్ భూమండ్ల జేయమ్మ శ్రీనివాస్, మాటూర్ సర్పంచ్ జెన్నె సిద్దులును కుర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్





**ప్రజాపక్షం/పాలకవీడు:** పేదవాని గుండెచప్పుడు ఎన్టీఆర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని పలువురు టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని అలింగపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేరంగుల సైదులు, బండ్ల కృష్ణారెడ్డి, ధారగాని కాశయ్య, మట్టపల్లి సైదులు, కట్ల శ్రీనివాసరావు, కర్నాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**గరిడేపల్లి మండలంలో....** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని మండల పరిధిలోని కల్మల్ చెర్వు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.





**ప్రజాపక్షం/మునగాల:** మహానుభావుడు నందమూరి తారకరామరావు అని సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, టిడిపి నాయకులు కేశబోయిన నాగరాజు, వీరబోయిన వీరస్వామి, శ్రీను, మనోజ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** పేద ప్రజల ఆశాజ్యోతి నందమూరి తారకరామారావు అని, తెలుగు ప్రజలకు చేసిన సేవను బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పథకాలే నేడు రాష్ట్రంలో అనుసరిస్తున్నారని టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల నాయకులు నాదేళ్ల గోపాలరావు, గాడిపర్తి మోహన్‌రావు, గోలి పూర్ణశంకర్, బరాఖత్ గూడెం గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోతె :** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలుగు దేశం పార్టీ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షులు కోడె వాసుదేవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అండెం ఐసదులు, వెంకట నర్సయ్య, గిరిబాబు, చింత రవి, గొల్లగో





పుల నారాయణ, డి నాగయ్య, రాములు, వెంకన్న, ముత్తయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ సేవలు చిరస్మరణీయమని పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి పురస్కరించుకోని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాశం రవీందర్‌రెడ్డి, నసీరొద్దిన్‌బాబా, వెంకన్న, ముక్కెర అంజిబాబు, బొంగరాల మట్టయ్య, అనంతరాములు, నూకపంగు కాశయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానుభావుడు, దివంగత నేత నందమూరి తారకరామారావు అని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ అన్నారు. ఆదివారం ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల ఆయన విగ్రహానికి మాజీ జడ్పీ ఛైర్మన్ సీడీ.రవికుమార్‌తో కలిసి నల్లమోతు సిద్దార్థ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, జెర్రిపోతుల రాములుగౌడ్, పరిమి రామవతారం, వింజం శ్రీధర్, కూనల గోపాలకృష్ణ, తిరందాసు విష్ణు, తుమ్మల ఫణికుమార్, నల్లగంతుల నాగభూషణం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నకిరేకల్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాదాకుల అంజయ్య, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణారెడ్డి, భువనగిరి పార్లమెంటు హడ్ హక్ కమిటీ సభ్యులు నక్కా రాంభనేష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని ఆలేరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రేగు బాల నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మామిడి మోహన్ రెడ్డి, పట్టూరి శంకర్ స్వామి, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/రామన్నపేట :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామన్నపేట పట్టణంలో ఏరియా హాస్పిటల్‌లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎం.పజల్, బత్తుల సత్తయ్య, పోచబోయిన మల్లేశం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, గంజి వీరయ్య, కట్ట మహేందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** మాజీ సిఎం తారకరామారావు యుగపురుషుడని ఆలేరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి రేగు బాల నర్సయ్య కొనియాడారు. యాదగిరిగుట్ట పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివారం నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బడుగు బలహీన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని టిడిపి నల్లగొండ పార్లమెంటు కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తుమ్మల మధుసూదన్ రెడ్డి, ఎల్.వి.యాదవ్ వారి సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం హైదరాబాద్ రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, తేలు అన్న రవి యాదవ్, బక్కతోళ్ళ ఇస్తారి, ఎంకెఐ సిద్ధిక్, పాలడుగు నాగరాజు, గద్దపాటి వెంకటేశ్వర్లు, గంగాధర్ స్వరాజ్, గోవిందు బాలరాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఆదివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో హడ్‌హక్ కమిటి సభ్యులు ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్‌రోడ్డులో, మున్సిపాలిటి దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు ఏటుకూరి రామారావు, సీనియర్ నాయకులు గుళ్లపల్లి సురేష్, ఉప్పగండ్ల శ్రీనివాసరావు, కోడే వాసు, ఏటుకూరి సురేష్, కోదాడ రేవంత్‌రెడ్డి, సైదయ్యగౌడ్ పాల్గొన్నారు.




## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని కోమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల శంకరయ్య తండ్రి పాపయ్య వృత్తిలో భాగంగా శనివారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కుతుండగా మధ్యలో కాలు జారీ కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న చుట్టుపక్కల వారు హుటాహుటిన రామన్నపేట ఏరియాఆస్పత్రికి తరలించగా తీవ్ర గాయాలు అయినందున నల్లగొండ హాస్పటల్‌కు తరలించడం జరిగింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది. కానీ ఇంటికి పెద్ద దిక్కు అయిన గీత కార్మికుడు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం రోడ్డున పడిందని, మా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## క్రీడాకారునికి సన్మానం

**ప్రజాపక్షం/హాలియా:** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామానికి చెందిన తగుళ్ల కార్తీక్ అనే క్రీడాకారున్ని స్థానిక ఉపాధ్యాయుడు షేక్ షరీఫ్ ఆదివారం సన్మానించారు. హాలియా ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పించిన గురువు షరీఫ్ నేషనల్స్ అండర్ 17 , అండర్ అండర్ 19, సబ్ జూనియర్స్ కబడ్డీ నేషనల్ ఆడిన సందర్భంగా కార్తీక్ ను సన్మానించినట్లు చెప్పారు. తగుళ్ల కార్తీక్ గతంలో హాలియా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి కబడ్డీ ఆటలో మంచి ప్రతిభ కనబరిచేవాడని చెప్పారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ భవిష్యత్తులో గొప్ప విజయాలను సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్తీక్ వ్యాయామ గురువైన రాము ని కూడా ఈ సందర్భంగా వీరు సన్మానించారు.



## తపస్ కార్యవర్గ సభ్యుడిగా శ్రీనివాస్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్‌ను ఎంపిక చేసినట్లు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఎంపిక జరిగినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన తపస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, తెలకలపల్లి వెంకటయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. తపస్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ఆయనను అభినందించినట్లు తెలిపారు.

## నేషనల్ స్కూల్ గేమ్స్‌లో జునేరా ప్రతిభ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన సాదిఖ్ ఫర్హాన బేగం దంపతుల కుమార్తె జునేరా ఖుల్సుమ్ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో తైక్వాండో క్రీడలో ప్రతిభ చాటి కాంస్య పతకం సాధించింది. ఇటీవల పంజాబ్ రాష్ట్రంలోని లుథియానాలో జరిగిన 69వ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో అండర్14 , అండర్ 20 కేజీ విభాగంలో జునేరా ఖుల్సుమ్ కాంస్య పతకం గెలుచుకుంది. పట్టణంలోని కార్నర్ స్టోన్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న జునేరా ప్రతిభ చాటి పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, కోచ్ యూసుఫ్ మాల్‌లు అభినందించారు.

## ఉచిత కంటి శిబిరం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 144 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 57 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేసి వారిని హైదరాబాద్ కు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దేవరశెట్టి శ్రీనివాసులు, సభ్యులు మిట్టపల్లి యాదగిరి, దేవరశెట్టి సత్యనారాయణ, పారేపల్లి రంగయ్య, పోలవరపు యాదగిరి, గుడిపాటి శివలింగం, కందగట్ల రఘు, సురేష్ రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఖమ్మం సిపిఐ సభకు తరలిన నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు మహాసభకు మండలం నుండి సిపిఐ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, సుంకరి హరిచంద్ర, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సహాయ కార్యదర్శి ఎండి నయీమ్, కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజమణి, జల్లి రాములు, జక్కు దయాకర్ రెడ్డి, నాయకులు సోలిపురం లింగారెడ్డి, కసరబోయిన సత్తయ్య, యాస బుచ్చిరెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, కల్వల నరసయ్య, కూరెళ్ల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్‌కు కడసారి వీడ్కోలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** చివరి శ్వాస వరకు ఎర్రజెండాను గుండెలకు హత్తుకుని, మార్క్సిస్టు సిద్ధాంతాన్నే జీవితంగా మలచుకున్న సిపిఎం సీనియర్ నేత కామ్రేడ్ యాట నరసింహారెడ్డి అంతిమయాత్రా ఆదివారం నకిరేకల్ పట్టణంలో ఎర్రజెండాలు, విప్లవ నినాదాల నడుమ కన్నీటి వీడ్కోలుతో సాగింది. పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల కోసం కడవరకు పోరాడిన నిబద్ధ కమ్యూనిస్టు యోధుడికి ప్రజలు ఘన నివాళులర్పించారు.అంతిమయాత్రలో సిపిఎం నల్లగొండ యాదాద్రి భువనగిరి. జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఎండి జహంగీర్ , మాజీ అలుగుబెల్లి పాడేనుమోయగా, ప్రజా కళాకారిణి పుష్పక్కడప్పు వాయిస్తూ విప్లవ గీతాలు ఆలపించగా, గాయకుడు ఎస్.కె. లతీఫ్ పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, భూస్వామి కుటుంబంలో జన్మించినా ఆయన అణగారిన వర్గాల ప్రజల పక్షాన నిలిచి, కడవరకు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నీతి నిజాయితీలతో పనిచేశారని కొనియాడారు. నీటి సంఘం చైర్మన్‌గా, ఉపసర్పంచ్‌గా రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ, నర్రారాఘవరెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడల్లో ఆయన సాగించిన పోరాట పయనాన్ని స్మరించారు. ఆయన మరణం పార్టీకి, ప్రజాసంఘాలకుతీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, సీపీఐ(ఎం) పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం)నల్గొండ యాదాద్రి భువనగిరి జిల్లాకార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి,ఎండి జహంగీర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావరవి, తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, దైద రవీందర్ పాల్గొన్నారు.

## ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన దేవరకొండ మునిసిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి ఈకాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒక్కటి కూడా లేదన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి, ఇచ్చిన నిధులు వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ చేశారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు బిల్యానాయక్, కిషన్‌నాయక్, రమేష్, మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఆంజనేయులు, సుభాష్, గోపాల్, రవికుమార్, అంజిగౌడ్, కొండల్‌రెడ్డి, కృష్ణ, మధు, నాగరాజు, చంద్రమౌళి, మురళి, రాములు, లక్ష్మీ కాంత్, సతీష్‌పాల్గొన్నారు.

## కోదాడలో టూరిస్టు పాలన... షాడోల పెత్తనం

### మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్



**ప్రజాపక్షం/కోదాడ:** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు అమలు కాని వాగ్దానాలను చేయడంతో పాటు కోదాడ నియోజకవర్గ ప్రజలంతా తమ కుటుంబ సభ్యులేనని నమ్మబలికి గెలిచిన కోదాడ ఎమ్మెల్యే తమ సమస్యలు చెప్పుకుందామంటే నెలకు మూడు సార్లైనా దర్శనం ఇవ్వడంలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం కోదాడలో తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కోదాడ పట్టణంతో పాటు మండలానికి ఒక షాడో ఎమ్మెల్యే తయారై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. పోలీసుల చిత్రహింసల తోనే దళిత బిడ్డ రాజేష్ మృతి చెందారని, ఇప్పటి వరకు అసలు దోషి సురేష్‌రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేదని, ఆయనను కాపాడుతుంది ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మంత్రి ఉత్తమ్ అని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌లో సిసి పుటేజీలను బహిరంగపర్చాలని, రాజేష్ మృతికి చిత్రహింసలే కారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధారాలు బహిర్గతం చేసినప్పటికీ ఎస్ఐని సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు. దోషులను శిక్షపడేంత వరకు దళిత ఉద్యమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందిందని అన్నారు. నాడు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తాను శంకుస్థాపనలు చేసి పూర్తి చేసిన అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు ప్రారంభోత్సవాలు చేస్తున్నారే తప్ప రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని వివరించారు. నియోజకవర్గంలోని బేతవోలు, నారాయణగూడెం తదితర గ్రామాల్లో పోలీసుల అక్రమంగా తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతో పాటు దాడులు నిర్వహించారని, దాడులు ఉద్యమాలు తమకు కొత్తవి కావని, విద్యార్థి దశ నుంచే ఉద్యమాల నుంచి దిగానని అన్నారు. తమ పార్టీ కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసునని ఇక సహించేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మున్సిపాలిటి కొత్త భవనానికి మార్చేందుకు రవాణాకు 25 లక్షలు బిల్లు వేసి అవినీతి చేసినప్పటికీ పట్టించుకున్న దిక్కులేదన్నారు. కోదాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలో జరిగిన అవినీతి అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని అనామకులతో మాత్రం కాదన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, జానకిరామ చారి, దేవబత్తిని సురేష్, తొగరు రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్, శివాజీ, బాగ్యమ్మ పాల్గొన్నారు.

## పెద్దవెంకటయ్య కుటుంబానికి ఎస్‌పి పరామర్శ



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన చేపూరి పెద్ద వెంకటయ్య రెండు రోజుల క్రితం మృతి చెందారు. కొండాపురం వాస్తవ్యులైన సూర్యాపేట ఎస్పీ కొత్తపల్లి నర్సింహ గౌడ్ మృతుడు పెద్దవెంకటయ్య తన చిన్ననాటి స్నేహితుడు కావడంతో ఆదివారం కొండాపురం గ్రామానికి వచ్చి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తండ్రి చేపూరి లింగయ్య, తల్లి పాపమ్మ, వెంకటయ్య సోదరులైన మాజీ ఎంపిటిసి చేపూరి యాదయ్య, ఇరిగేషన్ డిఈ చేపూరి చక్రపాణి, సూర్యాపేట ఎమ్మార్వో కృష్ణయ్యలను, భార్య చంద్రమ్మ, కుమారుడు జగదీష్, కూతురు నాగమ్మ, అల్లుళ్లి పరామర్శించారు.

## డిండి గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో కలిపేందుకు ఉద్యమం



**ప్రజాపక్షం/డిండి;** డిండి గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి అధ్యక్షతన ఆదివారం జిల్లాల పునర్వ్యవస్థీకరణలో డిండి భవిష్యత్తు అనే అంశంపై స్థానిక ఈజీ ఫంక్షన్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు కులమతాలకు, పార్టీలకు అతీతంగా విచ్చేసి వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు అందరూ కలిసి ఒక జే ఏ సిని ఏర్పాటు చేసుకొని తద్వారా కార్యచరణ అనేది ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. డిండి గ్రామాన్ని 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్గొండ జిల్లా నుండి దగ్గర్లో ఉండే జిల్లాలో విలీనం అయ్యేందుకు అందరం ఏకతాటిపై నిలవాలని నిర్ణయించారు. దీని కోసం ఉద్యమం సైతం చేయడానికి గ్రామ ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నల్లగంతుల రవి, ఉప సర్పంచ్ కౌసర్ రషీద్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండలంలోని నాయకుని తండాలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మండల స్థాయి క్రికెట్, కబడ్డీ, ముగ్గుల పోటీలు11 నుండి17 వరకు నిర్వహించామని అన్నారు, అట్టి పోటీలు నేటికీ ముగిసినందున గెలుపొందిన విజేతలకు బహుమతులు క్రికెట్ పోటీలో రంగుండ్ల గ్రామం మొదటి విజేత నిలిచిన జట్టుకు రూ,33,333లు బహుమతి దాత గ్రామ సర్పంచ్ పూల బిచ్యాలు నాయక్, ఉప సర్పంచ్ మోతిలాల్ నాయక్, నాయకుని తండా గ్రామం రెండొవ విజేతగా నిలిచిన జట్టుకు రూ,22,222లు గ్రామ నాయకులు మేరావత్ మునినాయక్ , చింతల పాలెం గ్రామం మూడొవ విజేతగా నిలిచిన జట్టుకు రూ,15,555 మేరావత్ దస్రు నాయక్, షీల్డ్ దాత మేరావత్ సక్రు నాయక్ చేతుల మీదగా అందజేశారు. అదేవిధంగా కబడ్డీ పోటీలో రంగుండ్ల గ్రామం మొదటి విజేతగా నిలిచిన జట్టుకు రూ.10వేలురూ బహుమతి దాత గ్రామ నాయకులు మేరావత్ మునినాయక్, నాయకుని తండా గ్రామం రెండొవ విజేతగా నిలిచిన జట్టుకు రూ.7వేలు రూ బహుమతి దాత గ్రామ పెద్దలు, నల్లమిట్ట తండా గ్రామం మూడొవ విజేతగా నిలిచిన జట్టుకు రూ,5 వేలుబహుమతి దాత ట్రాక్టర్ ఓనర్స్, షీల్డ్ దాత ట్రాక్టర్ ఓనర్స్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మేరావత్ మునినాయక్, నాగేందర్ నాయక్, హతిరాం నాయక్, ఆదర్శ యువజన సభ్యులు భాను, రమేష్ ఉన్నారు.



6 నల్లగొండ www.prajapaksham.in ప్రజాపక్షం Telugu National Daily సోమవారం | 19 జనవరి 2026

# 42 సంవత్సరాల మిర్యాలగూడ మున్సిపాలిటీ







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన 42 సంవత్సరాల్లో ప్రజాప్రతినిదులు 30 సంవత్సరాలు పరిపాలించగా ప్రత్యేక అధికారుల సుమారు 12 సంవత్సరాలు పాలించారు. గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం రెండు సంవత్సరాలు ప్రత్యేక అధికారులు రామలింగం, దశరథం, ఎన్నికల అనంతరం మార్చి 18, 1987 నుంచి మార్చి 7, 1992 వరకు టీడీపీకి చెందిన డి.మంగ్యానాయక్ ఛైర్మన్‌గా, మార్చి 27, 1995 నుంచి 26మార్చి 200 వరకు గార్లపాటి నిరంజన్‌రెడ్డి, 29 మార్చి 2000 నుంచి 29 మార్చి 2005వరకు చిల్లంచర్ల విజయ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ల పాలన అనంతరం 30 సెప్టెంబర్ 2005 నుంచి 29 సెప్టెంబర్ 2010 వరకు మెరుగు రోశయ్య, 30 సెప్టెంబర్ 2010 నుంచి 24 జూలై 2012 వరకు ఆర్డీవో డి.సంజీవరెడ్డి స్పెషల్ ఆఫీసర్‌గా, 25 జూలై 2012 నుంచి 2జూలై 2014వరకు ఆర్డీవో డి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల జరిగిన అనంతరం 3జూలై 2014 నుంచి 2 జూలై 2019 వరకు తిరునగరు నాగలక్ష్మీ భార్గవ్, 3 జూలై 2019 నుంచి డిసెంబర్ 22, 2019 వరకు ఆర్డీవో జగన్నాధరావు ప్రత్యేక అధికారిగా, డిసెంబర్ 22, 2019 నుంచి 27 జనవరి 2000 వరకు ఆర్డీవో రోహిత్‌సింగ్ ప్రత్యేక అధికారిగా, ఎన్నికల అనంతరం జనవరి 27, 2020 నుంచి 26 జనవరి 2025వరకు తిరునగరు భార్గవ్ ఛైర్మన్‌గా ఉన్నారు. 27 జనవరి 2025 నుంచి నేటి వరకు స్పెషల్ ఆఫీసర్లుగా ఐఏఎస్ అధికారులు జె.శ్రీనివాస్, ఎం.నారాయణ్‌అమిత్‌లు కొనసాగారు. తరువాత ప్రస్తుతం నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి కొనసాగుతున్నారు.

# సిపిఐ వందేళ్ల సభకు భారీగా తరలిన సిపిఐ శ్రేణులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల ఉత్సవ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి మూడువేల మందిని తరలించడం జరిగిందని ఇట్టి సభకు హాజరైన కమ్యూనిస్టు పార్టీ నాయకులు, సభ్యులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నాయకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు. సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల నుండి సుమారు 20 బస్సులు ఆటోలు టాటా మ్యాజిక్ ద్వారా ప్రజలను తరలించినట్టు దండు తెలిపారు. ఈ సభకు నియోజవర్గ నాయకులు అందరూ శ్రమించి ఈ బహిరంగ సభను జయప్రదం చేశారని సత్తుపల్లి మండల కార్యదర్శి యోబు, పట్టణ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రంజాన్ బి, వేంసూర్ మండల కార్యదర్శి రామలక్ష్మి, సింగ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు సముద్రాల సుధాకర్, భీమయ్య నరసింహారావు, చారి, వెంకటేశ్వర్లు, పెనుబల్లి మండల కార్యదర్శి సుధాకర్, కల్లూరు సిపిఐ నాయకులు వేము రాంబాబు, మండల కార్యదర్శి దయాకర్, తల్లాడ నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రావణ్ , తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, రైతు సంఘం నాయకులు నల్లమోతు నరసింహారావు, వెంకటేశ్వర్లు, ఇంకా సత్తుపల్లి మధ్యాహ్న భోజన వర్కర్ సీనియర్ నాయకులు, వేంసూరు మధ్యాహ్న భోజన వర్కర్ సీనియర్ నాయకులు సత్తుపల్లి వ్యాపారులు ఆటో యూనియన్ నాయకులు కేశవరావు, సత్తుపల్లి మండల నాయకులు తాటి వీరభద్రం, దండు జగ,న్ టౌన్ కమిటీ నాయకులు పోలేటి వెంకటేశ్వర్లు, రామారావు అనేక మంది నాయకులు కార్యకర్తలు బహిరంగ సభ జయప్రదాయాన్ని కృషి చేశారని వారితో పాటు బహిరంగ సభకు సహకరించిన బస్సులు స్పాన్సర్ చేసిన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మరింత పటిష్టమైన పోరాటం నిర్వహించడానికి ఈ బహిరంగ సభ ఉపయోగపడుతుందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ డి రాజా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉపన్యాసం ప్రజాస్వామ్య పోరాటాలకు ఊపునిచ్చే విధంగా ఉందని రానున్న కాలంలో రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసం లౌకికవాద రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించుకున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**ప్రజాపక్షం/కామేపల్లి:** కామేపల్లి హైస్కూల్‌లో 198889 సంవత్సరంలో పదోవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కామేపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంను పూర్వ విద్యార్థులు ఖమ్మం శశి ఆసుపత్రి నిర్వాహకులు దమ్మాలపాటి శ్రీనివాసరావు కోఆర్డినేషన్‌తో నిర్వహించారు. ఈసందర్భంగా గురువులు బాలరాజు, రామచంద్రరావులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఒకే తరగతిలో 65 మంది విద్యార్థులతో పదో తరగతి చదువుకున్నామని, 36 సంవత్సరాల తరువాత అందరం కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, పాశం శ్రీనివాసరావు, దీవెల కోటేశ్వరరావు, గుజ్జర్లపూడి రాంబాబు, ప్రకాష్, బండి నర్సింహారావు, కొర్ర రాములు, పెంటు, సరోజినీ, వీరితో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి గుండెల్లో చెరగని ముద్ర ఎన్‌టిఆర్



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** పేద వారి గుండెల్లో చెరగని ముద్ర ఎన్టీఆర్ అని టిఎన్‌టియూసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త పోటు రంగారావు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా సారపాకలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బీసీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా ఆదర్శవంతమైన నిర్ణయాలతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం ఐటిసి పిఎస్‌పిడి టిఎన్‌టియూసి గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ పేదవారికి రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు, పటేలు పట్వారి వ్యవస్థ రద్దు చేయడం, వృద్ధులకు చీర దోతి పథకం, పక్కా గృహ నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్, విద్యా, వైద్యపరంగా పరిపాలన గ్రామాలలో ప్రతి పౌరుడికి చేరే విధంగా సంస్కరణలు చేపట్టి భారతదేశంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధ్యాహ్నం 12గంటలకు సారపాక సెంటర్‌లో అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్‌రావు, రాష్ట్ర టిఎన్‌టియూసి ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, సారపాక మేజర్ గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, కోయగూడెం సర్పంచ్ కొండమ్మ, కొండలరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కంచేటి వెఉంకటేశ్వరరావు, కాకర్ల సత్యనారాయణ, సుబ్బారావు, టిఎన్‌టియుసి కార్యవర్గ సభ్యులు కరి రాజేంద్రప్రసాద్, జీవన్‌రెడ్డి, కుందేటి శ్రీనివాసరావు, సంజీవరావు, నాగూర్ వలి, రామ్ కిషోర్, పిడుగు కొండలరావు, బండారి సత్యనారాయణ, పోటు నరేష్, కార్యవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటన

**ప్రజాపక్షం/ చింతకాని :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సోమవారం చింతకాని మండలంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వందనం, కోదుమూరు రెండవ దశ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రూ.35.75 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వందనం, పుట్టకోట జెడ్పి రోడ్డు రూ.3.5కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. వందనం ఎస్సి కాలనీ రూ.1.85 కోట్లతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు నేడొక ప్రకటనలో తెలిపారు.

## సిపిఐ శత వసంత సభకు తరలిన సిపిఐ శ్రేణులు



**ప్రజాపక్షం/కల్లూరుః** ఖమ్మంలో సిపిఐ శత వసంత ముగింపు సభకు కల్లూరు సిపిఐ శ్రేణులు కార్మిక సంఘాలు ఆదివారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేణు రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు ల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాలకు వెన్నంటి ఉన్న ఉంటున్నది ఎర్రజెండా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ జొన్నలగడ్డ కుమారి, అనూష, మధ్యాహ్న భోజన మధ్యాహ్న భోజనం సంఘ నాయకులు వెంకటలక్ష్మి, పాఠశాల స్వీపర్ల సంఘ నాయకులు మలేఖ, రేణుక, కమలమ్మ ఆసుపత్రి కార్మిక సంఘ నాయకులు మున్సిపాలిటీ సంఘ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



**ప్రజాపక్షం/మధిర :** తెలుగు జాతి ఆత్మ గౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, మహానాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం వర్ధంతి కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే గేటు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర టిడిపి నాయకులు చేకూరి శేఖర్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్నిడి పుల్లారావు, మేడ వెంకటేశ్వరరావు, గడ్డం రమేష్, మల్లికార్జున్, వాసిరెడ్డి శివాజీ, చేకూరి కృష్ణారావు, యడవల్లి శ్రీధర్, మైనిడి జగన్మోహన్‌రావు, ములకలపల్లి వినయ్, పత్తిపాటి కృష్ణారావు, వంశీ పాల్గొన్నారు.

## వైరాలో ఎన్‌టిఆర్ వర్ధంతి



**ప్రజాపక్షం/వైరాః** వైరాలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఎన్టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పలువురు నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలుగుదేశం కార్యాలయంలో వైరా మండల అధ్యక్షులు కిలారి సురేందర్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కార్యదర్శి గాలి రామకృష్ణ, వైరా పట్టణ అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాసరావు, గడ్డ నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ మాజీ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, సీనియర్ నాయకుల మోతుకూరి వెంకటేశ్వరరావు, మందడలపూడి మధుసూదన్‌రావు, అర్జున్‌రావు, సతీష్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రతీపు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## సంచార కుటుంబాలకు దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/మధిర :** మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో ప్రముఖ సంఘ సేవకుడు, ఆశా మిత్ర లంకా కొండయ్య ఇంటి వద్ద మహాత్మా గాంధీ ఉచిత బట్టల కేంద్రం ద్వారా ఆదివారం సంచార కుటుంబాలకు ఉచితంగా పాత బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లంకా కొండయ్య మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో దాతల సహకారంతో పాత బట్టలను సేకరించి నిరుపేదలకు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. వేరే రాష్ట్రాల నుండి కూలీ పనులకు వచ్చిన సంచార కుటుంబాలకు సేవా దృక్పథంతో పాత బట్టలను పంపిణీ చేయటం జరిగిందని, సమాజ సేవలో తమవంతుగా సహాయం చేస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిఒక్కరూ సేవాభావంతో ఎదుటి వారికి తమకు తోచిన విధంగా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభకు తరలిన శ్రేణులు



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఖమ్మంలో జరగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాదారం గ్రామం శాఖ నుండి వందల మంది కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లిన నేపథ్యంలో కాంగ్రెస్ నేత మాదారం సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ దేశ రక్షణలో కమ్యూనిస్టుల భాగస్వా మ్యం చాలా అవసరమని ఎంతో మంది మహనీయులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని, వారి చరిత్ర రానున్న కాలానికి తెలియజేసే విధంగా ఇటువంటి శతాబ్ది ఉత్సవాలు జరపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాపిని సత్యనారాయణ, సమదేవ్, పోతనబోయిన రవి, ఎస్‌కే జానీ, రామారావు, బట్టు లింగయ్య, దుప్పటి గోవిందు, అజ్మీర బాలాజీ, వి భారతి, సోమల, తదితరులు పాల్గొన్నారు.